క్లుప్తంగా

'జగనన్నకు చెబుదాం' వాయిదా..

సాలూరు: జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించాల్సిన (జగనన్నకు చెబుదాం) స్పందన కార్యక్రమం వాయిదా పడిందని ఎంపీడీఓ పార్వతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రజలు గమనించాలని కోరారు.

లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక అలంకరణ



పత్ర, పుష్పాల అలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహ స్వామి

సీతానగరం: మండలకేంద్రంలోని సువర్ణముఖినదీ తీరాన వేంచేసిన లక్ష్మీనృసింహ స్వామి గురువారం భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానఅర్చకుడు పీసపాటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు వేకువ జామునుంచే లక్ష్మీనృసింహ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, ముడుపులు చెల్లించడానికి వచ్చిన వారితో అర్చకులు క్షీరాభిషేకం, కుంకుమపూజ చేయించారు. పూజలనంతరం ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు.

బలిజిపేటలో రోడ్డు భద్రతా చర్యలు



చిలకలపల్లి సమీపంలో తుప్పలను తొలగింప జేస్తున్న ఎస్సై ప్రశాంత్‌కుమార్

బలిజిపేట: రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా బలిజిపేట, చిలకలపల్లి ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉండే తుప్పలను తొలగింపజేసినట్లు ఎస్సై ప్రశాంత్‌కుమార్ తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరగడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడం, మలుపుల వద్ద ప్రమాదాలు సంభవిస్తుండడంతో గురువారం తొలగించినట్లు చెప్పారు. ముఖ్యంగా మలుపుల వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ పనులు



మాట్లాడుతున్న ఉపాధి హామీ పథకం జేఈ కృష్ణ

సీతానగరం: మండలంలో అర్హులైన ఉపాధి వేతన దారులందరికీ గ్రామసభల్లో తీర్మానం మేరకు గుర్తించిన ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించనున్నట్లు ఉపాధి హామీ పథకం జేఈ కృష్ణ తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ సహాయకులు, క్షేత్ర సహాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈ కృష్ణ మాట్లాడుతూ ఇటీవల గ్రామాల్లో ఉపాధి పనులు చేయడానికి, పనులు కల్పించడానికి ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామసభల్లో తీర్మానం మేరకు అర్హులైన వారందరికీ పనులు కల్పించడానికి క్షేత్ర సహాయకులు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ సహాయకులు, క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



త్రైత సిద్ధాంత పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సభ్యులు

మక్కువ: మండలంలోని చప్పబుచ్చింపేట, పాయకపాడు, గోపాలపురంలలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి బొద్దాం కమిటీ అధ్యక్షుడు రామినాయుడు మాట్లాడుతూ, పరమాత్మ అణువణువునా వ్యాపించి ఉన్నాడన్నారు. కార్యక్రమంలో వెంకటరమణ, గోపాలకృష్ణ, ధనుంజయ్, రమేష్, చిన్నమ్మ, ధనుష్, లావణ్య, శ్యామల పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు



పార్వతీపురం టౌన్: అడ్డాపుశీలలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ మజ్జి శోభారాణి

పార్వతీపురంటౌన్: గ్రామ సచివాలయాలు, వలంటరీ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా ప్రతిగడపకు సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పార్వతీపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, ఎంపీపీ మజ్జి శోభారాణిలు అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని 10వ సచివాలయం, అడ్డాపుశీల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమపథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా 33 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగాను సచివాలయం పరిధిలో చేకూరిన లబ్ధి వివరాల బోర్డును అధికారులు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్‌చైర్మన్ యిండుపేరు గున్నేశ్వర రావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ భాగ్యశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో..

సీతానగరం: రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో ప్రతిఇంటికీ, అందుతున్న తామంతా 2024లో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి అండగా ఉంటామని మండలంలోని లచ్చయ్యపేట గ్రామస్తులు అన్నారు. గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు అధ్యక్షతన వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ముందుగా లచ్చయ్యపేట వద్ద రాష్ట్రరహదారిని ఆనుకుని ఉన్న బీటీరోడ్డు వద్ద సర్పంచ్ సీహెచ్ కృష్ణ, ఎంపీటీసీ సింహాచలం ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు డిస్‌ప్లే బోర్డులను జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు శ్రీరాములునాయుడు ఆవిష్కరించారు. అనంతరం పురవీధుల్లో 'ఆపు బాబునాటకం– జగనన్నే మానమ్మకం' నినాదాలతో స్థానిక నాయకులు మండలనాయకులు, ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, మండలనాయకులు కె.శ్రీనివాసరావు, ఎం.ధనుంజయ నాయుడు, ఆర్‌వీ రమణ, వై వీ రమణ, బి ముకుందరావు, సీడీసీ మాజీ చైర్మన్ ఎస్.రామకృష్ణ, డి సింహాచలం, నారాయణరావు, కిరణ్‌కుమార్, ఎల్లయ్య, జి.లక్ష్మణరావు, జె.శ్రీకాంత్, జి.అప్పారావు పాల్గొన్నారు.



సీతానగరం: లచ్చయ్యపేటలో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు కార్యకర్తలు

సంక్షేమ సారథితోనే పేదల అభివృద్ధి



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన జెడ్పీటీసీ రవికుమార్, నాయకులు

బలిజిపేట: సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వపాలనలోనే పేదల అభివృద్ధి సాధ్యమని బలిజిపేట జెడ్పీటీసీ ఎ.రవికుమార్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని పలగరలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని దీంతో పేదల జీవనప్రమాణాలు పెరుగుతున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడే తిరిగి సీఎంగా ఉండాలని అందరికి తెలియపరిచి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని విజయపథంలో నడిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వై.గౌరమ్మ, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మి, జాన్, భాస్కరరావు, జగన్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవ ర్యాలీ

సీతానగరం: జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పీడీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయం ప్రతినిధి వెంకటరమణ విద్యార్థులతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరు నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్యల సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువకులు ప్రజలకు సేవలందించడమే కాకుండా గ్రంథాలయాల ఏర్పాటుతో నిరుద్యోగులకు కలిగే ఉపయోగాలను తెలియజేయాలని కోరారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పైడిరాజు, నాగరాజుల పర్యవేక్షణలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



గ్రంథాలయ వారోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

న్యుమోనియా గుర్తించి, నివారణ చేపట్టాలి

- డీఎంహెచ్‌ఓ బి.జగన్నాథరావు

పార్వతీపురం టౌన్: పిల్లల్లో న్యుమోనియా లక్షణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.జగన్నాథరావు సూచించారు. ఈ మేరకు పట్టణంలోని 14 వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన న్యూమోనియా తదితర శ్వాస సంబంధమైన వ్యాధుల నియంత్రణకు సంబంధించిన సాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లల్లో సంభవించే ప్రాణాంతకమైన వ్యాధుల్లో న్యుమోనియా తీవ్రమైనదని, వ్యాధిని లక్షణాల ద్వారా సులభంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు.

పిల్లల్లో న్యుమోనియా తదితర శ్వాస సంబంధ వ్యాధుల నియంత్రణకు వైద్యారోగ్య శాఖ సాస్ ప్రోగ్రాం ప్రవేశ పెట్టిందని ఈ నెల నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు వైద్యసిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఐదేళ్లలోపు పిల్లల్లో న్యుమోనియా లక్షణాలను గుర్తించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఐఓ డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ పీసీవీ వ్యాక్సిన్ న్యుమోనియా నివారణలో కీలకమైనదని, కచ్చితంగా ఈ వ్యాక్సిన్ మూడు డోసులు పిల్లలకు 6 వారాలు,14 వారాలు, 9 నెలల వయస్సులో వేయాలని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ పుష్ప, జయగౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, వైద్యసిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ జగన్నాథరావు

ప్రత్యేక తరగతులకు అనుమతి

సాలూరు: మండలంలోని పుల్లేరుగుడ్డివలస పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు అనుమతివ్వాలని పాఠశాల ఉపాధ్యాయుడు కె.రామకృష్ణ కోరారు. ఈ మేరకు ఎంఈఓ రాజ్‌కుమార్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో ప్రత్యేక తరగతులకు ఎంఈఓ అనుమతిచ్చారు.

నేటి నుంచి విద్యార్థులకు క్రీడా పోటీలు

సీతంపేట: జనజాతీయ గౌరవ దివాస్‌ను పురస్కరించుకుని రాష్ట్ర గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణా సంస్థ ఆదేశాల మేరకు సీతంపేట ఐటీడీఏ పరిధిలో గల పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం నుంచి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న పాఠశాల స్థాయిలో, 18న క్లస్టర్, 20న ఐటీడీఏ స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు.

జూట్ బ్యాగుల తయారీపై మహిళలకు శిక్షణ



జ్యూట్ బ్యాగ్‌ల తయారీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఐటీడీఏ ఏపీఓ మురళీధర్

పార్వతీపురం టౌన్: మండలంలోని రావికోన పంచాయతీ అడ్డూరు వలస గ్రామంలో బంగారమ్మ సంఘానికి చెందిన 35మంది నిరుద్యోగ మహిళా సభ్యులను జూట్‌బ్యాగ్‌ల తయారీ శిక్షణ కోసం ఎంపిక చేశారు. వారందరికీ గురువారం నుంచి 28వ తేదీ వరకు 13 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇస్తుంది. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటీడీఏ ఏపీఓ మురళీధర్ మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఎస్‌బీఐ ఆర్‌ఎస్‌ఈటీఐ వారి సహకారంతో జ్యూట్ బ్యాగ్‌ల తయారీ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిక్షకులంతా మంచిగా శిక్షణ తీసుకుని మంచి ఉత్పత్తులను తయారు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీసీసీ డీఎం మహేంద్ర వైఎస్ఆర్‌కేపీ ఏపీడీ వై.చైతన్యనాయుడు, ఎస్‌బీఐ ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ జీబీవీ రమణ, కోఆర్డినేటర్ /వర్మ, డీపీఎం ఫైనాన్స్ జి.అప్పారావు, డీపీఎం ఎల్‌హెచ్ పి.ప్రవీణ్ ఏపీఎం పి.సురేష్, జిల్లాస్థాయి ఏపీఎంలు క్లస్టర్ సీసీలు, వీఓఏలు హాజరయ్యారు.

కరువు పరిస్థితులు నివేదించాలి

భామిని: మండలంలోని నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో ఏర్పడిన కరువు నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలని ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి అన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తోట శాంతికుమారి అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో పలువురు సభ్యులు వర్షాభావ పరిస్థితుల్లో నెలకొన్న కరువుపై మాట్లాడారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు తోట సింహాచలం, వైస్ ఎంపీపీ బి.ధర్మారావు ప్రతిపాదనతో కరువు మండలంగా ప్రకటించాలని సమావేశంలో సభ్యులు తీర్మానించారు. జగనన్న కాలనీల నిర్మాణంపై గృహ నిర్మాణ శాఖ అలసత్వం ప్రదర్శిస్తుందని సభ్యులు ఆరోపించారు. దీనిపై ఎమ్మెల్యే కళావతి స్పందిస్తూ ప్రజాప్రతినిధుల సహకారంతో గృహాల మంజూరు చేపడితే నిర్మాణాల్లో సహకారం ఉంటుందని సూచించారు. మండలంలో 13 లేఅవుట్లలో 328 జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణంలో ఉన్నట్టు ఆ శాఖ ఏఈ చంద్రశేఖర నాయుడు తెలిపారు. సుడా పరిధిలోకి వచ్చినందున గృహాల మంజూరు వేగవంతం కావచ్చన్నారు. జెడ్పీటీసీ బొడ్డేపల్లి చిన్నమ్మి, ఎంపీటీసీలు కొత్తకోట చంద్రశేఖర్, బూస బాలకృష్ణ, పాలక ఉషారాణి, కోఆప్షన్ సభ్యుడు విశ్వనాథ పట్నాయిక్, సర్పంచ్‌లు జామి ప్రభాకర్, మడపాన కేశవ, తొగరాన శ్రీను, జామి బైరాగి, కొండగొర్రి ఉషారాణి, డైరెక్టర్లు కె.ఆంజనేయులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

బల్లకట్టు వంతెన నిర్మాణానికి రూ.40లక్షలు

- వనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

పాలకొండ:

నగర పంచాయతీ పరిధిలోని గటాలడెప్పి వీధి సమీపంలో బల్ల కట్టు నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.40లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ బల్లకట్టు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పట్టణంలోని 13, 14, 15, 16, 17, 18, 19 వార్డులకు సంబంధించిన ప్రజల అవసరం మేరకు ఈ బల్ల కట్టు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పాత వంతెన ఏన్నో ఏళ్లగా శిథిలంగా ఉందని, ఇంతవరకు ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని వివరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో దశాబ్దాల నుంచి ప్రజలు పడుతున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు రౌతు హనుమంతురావు, పల్లా ప్రతాప్, కౌన్సిలర్లు వెలమల మన్మథరావు, కడగల రమణ, కిల్లారి మోహన్, నీలాపు శ్రీనివాసరావు, తుమ్మగుంట శంకరరావు, తూముల లక్ష్మణరావు, దుప్పాడ పాపినాయుడు, బాసూరు కాంతారావు, పల్లా భాను, కొంచాడ అరుణ్‌కుమార్, కోడెం విజయ్‌కుమార్, కోరాడ సూర్యనారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.



వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

జగనన్నతోనే భరోసా..



మక్కువ: చెముడులో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు, రంగునాయుడు

- వైఎస్సార్‌సీపీ నాయకులు మావుడి శ్రీనివాసరావు, రంగునాయుడు

మక్కువ: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే భవిష్యత్ తరాలకు భరోసా లభిస్తుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చెముడు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ మోహన్‌రెడ్డి చేసిన ప్రగతి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి వివరించారు. గత ప్రభుత్వానికి.. ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను వివరించారు. అలాగే ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగు రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు చింతల గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ భీమలింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి దీవించండి..

పాచిపెంట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కర్రివలస సర్పంచ్ పెద్దింటి గంగమ్మ అన్నారు. మండలంలోని కర్రి వలస గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అందించిన పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి, వైస్ ఎంపీపీ మీసాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



పాచిపెంట: వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


అర్హులందరికీ సంక్షేమం..

సాలూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. సంక్షేమ పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మున్సిపాలిటీ పరిధి పెదకోమటిపేట, కురుకూటి గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, జగనన్నతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ గిరి రఘు, కౌన్సిలర్లు, నాయకులు సన్యాసమ్మ, బవిరెడ్డి ప్రసాదరావు తదితరులు, సువ్వాడ భరత్‌శ్రీనివాస్, దండి శ్రీనివాసరావు, రామకృష్ణ, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



సాలూరు: కురుకూటిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం



అవగాహన ర్యాలీలో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లు

కురుపాం: ప్రతీ ఒక్క ట్రాన్స్‌జెండర్ హెచ్‌ఐవీ, సుఖ వ్యాధులపై అవగాహన కలిగి వుండాలని వైడీఓ నెట్‌వర్క్స్ అవుట్‌రీచ్ వర్కర్ ఎ.గీతారాణి అన్నారు. మండల కేంద్రంలో ట్రాన్స్ జెండర్‌లతో హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1వరకు యువత, ట్రాన్స్ జెండర్లకు, ఫిమేల్ సెక్స్ వర్కర్లకు హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 40మంది ట్రాన్స్ జెండర్లకు హెచ్‌ఐవీ, సుఖ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు.